ఘనంగా మోతె జన్మదిన వేడుకలు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 15: టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి జన్మదిన వేడుకలను తార్నాకలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో టీటీయూసీ, మినీ లారీ అసోసియేషన్ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి, పూలబొకే అందించి, కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఔటర్ రింగ్‌రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురి మృతి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 15: ఔటర్ రింగ్‌రోడ్డుపై గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసీపీ శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. కరీంనగర్ నుంచి కారులో ఐదుగురు యువకులు కలిసి ఎయిర్‌పోర్టుకు వస్తున్నారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా డ్రైవింగ్ చేశాడు. శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామ సమీపంలోకి రాగానే ముందుగా వెళ్తున్న కారును ఢీకొని.. ఆ తర్వాత ముందుకు దూసుకెళ్లి తుఫాన్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో తుఫాన్ వాహనం మూడు పల్టీలు కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో తాజ్(40), వరలక్ష్మి(45), 2నెలల బాలుడు, తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న 13 మంది ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తికి చెందిన ఒక కుటుంబానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు కలిసి తుఫాన్ వాహనంలో యాదగిరిగుట్టకు దేవ దర్శనానికి వెళ్లి, తిరిగి ఇంటికి వెళ్తుండగా పెద్ద గోల్కొండ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మరో ఆరుగురికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. వారిలో కూడా ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉన్నదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అతివేగమే ప్రమాదానికి కారణం..

కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు యువకులు అతివేగంగా కారును డ్రైవింగ్ చేసి ముందుగా వెళ్తున్న కారును, తుఫాన్ వాహనాన్ని ఢీకొట్టారని ఏసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546.
NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-325893

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-331709

PLOT FOR SALE

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-339538

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859.
NT-339543

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483.
NT-339539

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

PLOT FOR SALE

★రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ దగ్గర FOXCON & TSIIC దగ్గరలో HMDA లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. నియర్ by IT సెక్టార్. సంప్ర|| 9603849814.
NT-332577

★ఔషాపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118.
NT-331710

WANTED

★స్త్రీ/పు|| సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804.
NT-339549

★RTC 'X' రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో వంటమనుషులు, హౌస్‌కీపింగ్‌కు స్త్రీ/పు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉ|| వసతి + భోజనం. Ph: 9292101119.
NT-331665

CHANGE OF NAME

★I, RAMA DEVI, W/o. Sreeman, R/o. 37-93/22/1/A, P.No. 105/1, Madhura Nagar 2, Neredmet X Roads, Medchal, TS. Changed My Name as RAMA DEVI, W/o. Sreeman Reddy.
NT-332626

★I, JAVED ALI, S/o. Mohammed Farooq Daiya, Aged about 40 years, Occ: Business, Residing at H.No. 12-2-419/A/13/1, Flat No. 602, G.M. Heights Apartments, Alapathi Nagar Colony, Mehidpatnam, Hyderabad, T.S. That Now I have Changed My Minor Daughter Name as ALIYA FATIMA in place of her previous Name i.e., ALIYA.
NT-339417

★I. SAEED AHMED, S/o. Mohammed Farooq Daiya, Aged about 45 years, OCC: Business, Residing at H.No. 12-2-419/A/13/1, Flat No. 602, G.M. Heights Apartments, Alapathi Nagar Colony, Mehidpatnam, Hyderabad, T.S-500 028. That Now I have Changed My Minor Daughter Name as AMREEN FATIMA in place of her previous Name i.e., AMREEN.
NT-339417

LOST

★I, PALLAPU TIRUPATHI, S/o. Late Pallapu Uppalaiah, R/o. H.No. 13-6-250/3/12/42, Haridas Nagar, Kulsumpura, Karwan, Hyderabad, Telangana-500 067. Lost My Passport bearing No: A5540881. If found, Call: 7207205979.
NT-332584

★I, SHAIK ISMAIL, S/o. Shaik Hussain, 8-15-96/39/7, Shifa Colony, Mailardevpally, Hyderabad, Telangana-500 052. Lost My Passport bearing No: R6863159. If found, Call: 7286079842.
NT-332585

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805	L.B.నగర్, వనస్థలిపురం : 9182777209	అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125	ఉప్పల్, తార్నాక : 9182777806	B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
		కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్

కూకట్‌పల్లి కోర్టు భవన సముదాయం ప్రారంభోత్సవంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే, న్యాయమూర్తులు సుజయ్ పాల్, సామ్‌కోసి, అభినంద్‌కుమార్ షావిలి, టి.వినోద్‌కుమార్, కె.లక్ష్మణ్, బి.విజయ్ సేన్ రెడ్డి, శశిధర్‌రెడ్డి, వి. బాలభాస్కర్ రావు తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 15: భారత ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన న్యాయ సంహిత చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, న్యాయస్థానానికి వచ్చే సామాన్యులకు నమ్మకం కలిగించి సత్వర న్యాయసేవలు అందించాలని హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి కైత్లాపూర్‌లో నూతనంగా నిర్మించిన కూకట్‌పల్లి కోర్టు భవన సముదాయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, న్యాయమూర్తులు సుజయ్ పాల్, సామ్‌కోసి, అభినంద్‌కుమార్ షావిలి, టి.వినోద్‌కుమార్, కె.లక్ష్మణ్, బి.విజయ్‌సేన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్ రావు హాజరై కూకట్‌పల్లి కోర్టు సముదాయ భవనాలను ప్రారంభించారు. కోర్టు ఆవరణలో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించాలని, న్యాయం కోసం వచ్చిన వారికి సత్వర సేవలందించాలన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపింది న్యాయవాదులేనని, నేడు సమాజంలో మంచి కోసం న్యాయవాదులు కృషి చేయాలన్నారు. కోర్టులో జడ్జిలతో పాటు న్యాయవాదులకు కూడా సమాన బాధ్యత ఉంటుందని, న్యాయవాదులు కొత్త ఒరవడిని సృష్టించి సత్వర న్యాయ సేవలందించాలన్నారు. కేసులను త్వరగా పరిష్కరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లన్నారు. కూకట్‌పల్లి కోర్టులో పెండింగ్‌లో ఉన్న 43 వేల కేసులను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. అద్దె భవనంలో ప్రారంభమైన కూకట్‌పల్లి కోర్టు నేడు అధునాతన భవనంలోకి మారడం సంతోషకరమన్నారు. కోర్టు ఆవరణలో ఎకోఫ్రెండ్లీ వాతావరణాన్ని కొనసాగించాలని, మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలన్నారు. 2006లో ప్రారంభమైన కూకట్‌పల్లి కోర్టు.. అద్దె భవనం నుంచి సొంత భవనానికి చేరిందని, ఐదు అంతస్తులతో నిర్మించిన భవనాల్లో 14 కోర్టులు.. 3వ అదనపు జిల్లా న్యాయస్థానం (మేడ్చల్), సీనియర్ సివిల్ కోర్టు(మేడ్చల్), మేజిస్ట్రేట్ కోర్టులు 3 (మేడ్చల్), 6వ అదనపు జిల్లా న్యాయస్థానం (రంగారెడ్డి), సీనియర్ సివిల్ కోర్టు (రంగారెడ్డి), మేజిస్ట్రేట్ కోర్టులు 4 (రంగారెడ్డి)తో పాటు పోక్సో, ఫ్యామిలీ కోర్టులు పనిచేస్తాయన్నారు. భవనంలో ఈ సేవ కేంద్రాలు, పోస్టాఫీస్, బ్యాంకులు, బార్ అసోసియేషన్ కార్యాలయం, క్యాంటిన్‌లను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, పోలీస్, రెవెన్యూ, పలు విభాగాల అధికారులు, కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ టీమ్స్‌తో సీక్రెట్ కెమెరాల తనిఖీ

మహిళలు, పిల్లల భద్రతకు పకడ్బందీ చర్యలు : సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): మహిళలు, పిల్లల భద్రత కోసం మరిన్ని పకడ్బందీ ఏర్పాట్లతో విద్యాశాఖతో కలిసి ముందుకు వెళ్తున్నామని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో కలిసి గురువారం షాపింగ్ మాల్స్‌లో స్పై కెమెరాల తనిఖీ కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. షాపింగ్ మాల్స్‌లోని మహిళల డ్రెసింగ్ రూమ్‌లు, వాషింగ్ రూమ్స్.. తదితర ప్రాంతాల్లో సీక్రెట్ కెమెరాలను ఏర్పాటు చేసిన ఘటనలకు తావు లేకుండా మహిళలతో కూడిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల బృందం తనిఖీ చేస్తున్నదని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భద్రత డీసీపీ తదితరులు పాల్గొన్నారు.

సీబీఐటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

నగరంలోని సీబీఐటీ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంజీఐటీ, సీబీఐటీ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ సీవీ.నరసింహులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఐటీ ప్రిన్సిపాల్ ప్రొ. జీసీఎం చంద్రమోహన రెడ్డి పాల్గొన్నారు.

సిటీబ్యూరో: కోఠిలోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేశ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రశ్మీ సిన్హా, జనరల్ మేనేజర్ ప్రకాశ్ చంద్ర, రవికుమార్ పాల్గొన్నారు.

సిటీబ్యూరో: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జోన్ కార్యాలయంలో గురువారం జరిగిన వేడుకల్లో జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ జి.రామకృష్ణన్, డి.బాపన్న, గోవింద్, రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్స్

సిటీబ్యూరో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కెనరా బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీలో భాగంగా విద్యార్థులకు డా.అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ పథకంతో జాతీయ స్థాయిలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువులకు అవసరమైన స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లుగా పేర్కొంది. పంద్రాగస్టు సందర్భంగా స్కాలర్‌షిప్‌లను బెంగళూరులోని కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో సీఈవో సత్యనారాయణ రాజు పంపిణీ చేశారు. 2013-14 విద్యా సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టగా.. ఇప్పటి వరకు 44,742 మందికి స్కాలర్ షిప్‌లను అందించినట్లుగా ఓ ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బ్రెయిన్ డెడ్..అవయవదానం

బాలానగర్ , ఆగస్టు 15: బాలానగర్ ఫిరోజ్‌గూడ సమీపంలోని ఎన్‌ఎస్‌కేకే ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ ఆదిముల నర్సింగ్ బ్రెయిన్‌డెడ్‌తో ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో అతడి అవయవాలను కుటుంబ సభ్యులను దానం చేశారు. బాలానగర్ రాజుకాలనీ నివాసి నర్సింగ్ (45) 15 రోజుల కిందట బ్రెయిన్ డెడ్ సమస్యతో ఈఎస్ఐ దవాఖానలో చేరాడు. చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు రోగులకు అవయవ దానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఇందుకు స్పందించిన ఎన్‌ఎస్‌కేకే పాఠశాల యాజమాన్యం నర్సింగ్ కుటుంబ సభ్యులకు ఆర్థికంగా సాయం అందించడానికి ముందుకు వచ్చి.. రూ. లక్ష చెక్కును ఆయన కుమార్తె హేమసాహిణికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌కేకే పాఠశాల సెక్రటరీ బాబు ఉన్నున్నీ, కోశాధికారి పద్మనాభన్, సభ్యులు సురేశ్ కుమార్, వై. అలెక్స్, నందకుమార్, వినోద్ పాల్గొన్నారు.

సైనిక్‌పురిలో సుధీర్‌బాబు సందడి

కాప్రా, ఆగస్టు 15: కాప్రా సైనిక్‌పురిలో సినీహీరో సుధీర్‌బాబు సందడి చేశారు. సైనిక్‌పురిలో ఏర్పాటు చేసిన 'కేక్యూ' సెలూన్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. సుధీర్ బాబు మాట్లాడుతూ.. దేశంలోనే కంప్లీట్ ఫ్యామిలీ లగ్జరీ సెలూన్‌గా పేరుగాంచిన కేక్యూ సెలూన్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన పరిజ్ఞానంతో స్కిన్, హెయిర్, మేకప్, నెయిల్స్ అలంకరించి అందంగా తీర్చిదిద్దడంలో కేక్యూ సెలూన్‌కు ప్రత్యేక స్థానం ఉన్నదని తెలిపారు. నిర్వాహకులు మునీర్ ఎస్.కే, ప్రియా ఎస్.కేను ఆయన అభినందించి 'ఆల్ ది బెస్ట్' తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. స్కిన్, హెయిర్ మేకప్, నెయిల్స్ అంకరణతో పాటు నగరంలో ఎక్కడా అందుబాటులో లేని కొరియన్ ట్రీట్‌మెంట్, హైడ్రా, ఫేషియల్స్ చేయడం మా ప్రత్యేకత అని చెప్పారు. అందుబాటులో ఉండే బడ్జెట్‌లో పెళ్లి కూతుళ్లను అందంగా అలంకరించడంలో కూడా కేక్యూ సెలూన్‌కు ప్రత్యేక స్థానం ఉన్నదని తెలిపారు.

కనువిందు చేస్తున్న చేనేత హస్తకళా ప్రదర్శన

అల్లాపూర్: చేనేత హస్త కళకు ఒకే వేదికను ఏర్పాటు చేయడంతో ఆయా కళలకు గుర్తింపు, గౌరవం తీసుకొచ్చేందుకు మోతీనగర్ కమ్యూనిహాల్ కళాసిల్క్ వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేశామని ఆ సంస్థ ప్రతినిధి వికాస్ జైన్ తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో పోంచంపల్లి చీరలు, బెంగాలీ జూందాన్ని శారీస్, చందేరి, రాజస్థాని కోట శారీస్, కళంకారి, బందీని, కాటన్ శారీస్, ఉప్పాడ చీరలు, వెంకటగిరి వన్‌గ్రామ్ గోల్డ్, బెడ్‌షీట్స్, టవల్స్, గృహోపలంకారాలు, కొండపల్లి బొమ్మలు, జ్యూట్ బ్యాగ్స్ తదితర ఎన్నో రకాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్ ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నుంచి బెస్ట్ సర్వీస్ ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న హైదరాబాద్ జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్ఓ) ఎండీ. అబ్దుల్ కలీం..

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న నిమ్స్ వెల్నెస్ సెంటర్ ఇన్‌చార్జి, ప్రజాసంబంధాల అధికారి సత్యాగౌడ్..

ఎల్ఐసీ జోనల్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ సింఘాల్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ అధికారులు రాజేష్ భరద్వాజ్, ఉతుప్ జోసెఫ్, ఎంఎంపీ శ్రీనివాస రావు, ఆర్ఎల్ఎన్ స్వామి, ప్రమోద్ కుమార్ సాహూ పాల్గొన్నారు.

మీ సిమ్ బ్లాక్ అవుతుంది.. సమాచారం కోసం 9 నొక్కండి..

మాజీ ఉద్యోగిని బెదిరించి సైబర్ దోపిడీ

సిటీబ్యూరో: నీపై ముంబైలో మనీలాండరింగ్ కేసు నమోదయ్యిందంటూ 70 ఏండ్ల రిటైర్డు ఉద్యోగిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు.. తాము పోలీసులంటూ ఆయన ఖాతాలోని రూ. 10.5 లక్షలు కాజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. టెలికాం డిపార్టుమెంట్ నుంచి ఫోన్ చేస్తున్నాం.. మీ సిమ్‌కార్డుతో పలు నేరాలు జరిగాయి.. రెండు గంటల్లో కార్డు బ్లాక్ అవుతుంది.. ఇంకా సమాచారం కావాలంటే 9 నంబర్ నొక్కండి.. అంటూ ఒక మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ నిజమని నమ్మిన బాధితుడు 9 నంబర్ నొక్కగానే.. మీపై ముంబైలో కేసులు నమోదయ్యాయని, మిమ్మల్ని అరెస్ట్ చేస్తామంటూ బెదిరించారు. నీ బ్యాంకు ఖాతాలు పరిశీలించాలన్నారు. నీ ఖాతాల్లో ఉన్న డబ్బు ఆర్‌బీఐ ఖాతాల్లోకి పంపించాలని, ఖాతాలను పరిశీలించిన తరువాత 24 గంటల్లో నీ ఖాతాలోకి తిరిగి డబ్బు బదిలీ అవుతుందని నమ్మిస్తూ బాధితుడి ఖాతాలో నుంచి రూ. 10.5 లక్షలు కాజేశారు.

నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసు నమోదు చేయాలి

ఎస్సీ,ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నర్సింహా

శంషాబాద్ రూరల్, ఆగస్టు 15: గిరిజన బాలికపై లైంగికదాడి చేసిన భూస్వామి కృష్ణారెడ్డి, అతడికి సహకరించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి, సదరు వ్యక్తికి శిక్ష విధించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని నిలోఫర్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొలం పనులకు వెళ్లిన గిరిజన బాలికకు మాయమాటలు చెప్పడంతో పాటు భయపెట్టి లైంగికదాడి చేసిన జూకల్ గ్రామానికి చెందిన మన్నే కృష్ణారెడ్డి, అతడికి సహకరించిన మైపాల్‌రెడ్డి, గోపాల్ రెడ్డితో పాటు బాలికకు అబార్షన్ చేసిన డాక్టర్ రంజీత్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

రంగుల కంపెనీలో మంటలు.. మహిళకు గాయాలు

గోల్నాక, ఆగస్టు 15: రంగులు తయారు చేసే ఓ కంపెనీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఓ మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక వడ్డెర బస్తీ సమీపంలో ఉన్న శ్రీకృష్ణ పెయింట్స్ కంపెనీలో గురువారం ఉదయం 11.30 సమయంలో వేడి చేసిన డాంబరుతో టర్పెంటైన్ ఆయిల్ కలుపుతుండగా ప్రమాదవశాత్తు ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న అన్నపూర్ణ కాలనీకి చెందిన పి.లతకు స్వల్పగాయాలయ్యాయి. అప్రమత్తమైన కంపెనీ సిబ్బంది పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడి చేరుకున్న పోలీసులు గాయపడ్డ మహిళను దవాఖానకు తరలించగా.. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పతంజలి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

సిటీబ్యూరో, ఆగస్టు 15(నమస్తే తెలంగాణ): హరిద్వార్‌లోని పతంజలి యోగా అధ్యయన కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం స్వాగతోపన్యాసంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రోగాలు, వ్యసనాలు విముక్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ, జపాన్ కాథలిక్ ఇనిస్టిట్యూట్ గురు స్వామి విశ్వనాథ్ టోక్యో, పతంజలి యోగా కేంద్రం ప్రతినిధులు, విదేశీ గురులు పాల్గొన్నారు. %